

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన తప్పనిసరి



**నెల్లూరు సెప్టెంబర్ 12, ప్రభాతవార్త-వైద్యం** ప్రజల్లో జగనన్న ఆరోగ్య సురక్ష పథకంపై తప్పనిసరిగా అవగాహన కల్పించాలని స్టేట్ నోడల్ అధికారి డాక్టర్ కామేశ్వరప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి చాంబర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష అమలుపై డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం పెంచలయ్య అధ్వర్యంలో కోఆర్డినేషన్ సమావేశం జరిగింది. ఆ సమావేశానికి ముఖ్యఅతిథిగా కామేశ్వరప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ జెఏఎస్ ప్రధాన లక్ష్యాన్ని జిల్లా ప్రొగ్రాం అధికారుల బాధ్యతలను నిర్వర్తింవలసి ఉంటుందని ఆదేశించారు. పెంచలయ్య మాట్లాడుతూ పేదల ఆరోగ్య అవసరాలను గుర్తించడానికి డోర్ టు డోర్ ప్రచారం, వారితో సంప్రదింపులు, చికిత్స, రిఫరల్ కోసం ఆరోగ్య శిబిరం ఏర్పాటు మెరుగైన ఆరోగ్యమే ధ్యేయంగా ఈనెల 15వ వతేదీ నుంచి ఇంటింటి సర్వే ప్రారంభం అవుతుందని 30వ తేదీ నుంచి వైద్య శిబిరం ఏర్పాటు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు పక్కా ప్రణాళికతో సిద్ధం కావాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో ఎంపిడిఒలు, ఎమ్మార్వోల సమన్వయంతో శిక్షణ కార్యక్రమాలు 14వ తేదీ నుంచి నిర్వహించాలన్నారు. జిల్లాస్థాయి నోడల్ అధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ అమలులో రోజూవారీ కార్యక్రమాలను మానిటరింగ్ చేస్తారని, ఈ కార్యక్రమాన్ని ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎంలు, వాలంటీర్లు విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డాక్టర్ రమేష్‌నాథ్, డీసీహెచ్ఎస్ ఖాదర్‌వలి, డాక్టర్ శేషారత్నం, డిహెచ్ ఆత్మకూరు సూపరింటెండెంట్ ప్రొగ్రాం అధికారులు డాక్టర్ దయాకర్, డాక్టర్ సుధీర్‌కుమార్, డాక్టర్ రమేష్, బి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ



**తోటపల్లిగూడూరు, సెప్టెంబరు 12,ప్రభాతవార్త** మండల తహశీల్దార్ కార్యాలయాన్ని నెల్లూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పూర్ణిమ మంగళవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. తాను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటీవల నిర్వహించిన సమగ్ర భూ సర్వే నిర్వహణలో రూపొందించిన రికార్డుల నిర్వహణలో భాగంగా 18 రకాలకు సంబంధించిన రికార్డులను తయారు చేసే క్రమంలో పర్యవేక్షణలో నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ తనిఖీలో మండల తహశీల్దార్ లావణ్య, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## సంగం గ్రంధాలయాన్ని పరిశీలించిన జిల్లా సెక్రటరీ



**సంగం సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** సంగం గ్రం ధాలయాన్ని జిల్లా సెక్రటరీ కుమార్‌రాజా పరిశీ లించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో 61 శాఖా గ్రంధాలయాలు, రెండు విలేజ్ గ్రంధాలయాలు ఉన్నాయని చెప్పారు. విద్యా ర్థులకు అవసరమైన కాంపిటేటివ్ పరీక్షలకు సం బందించిన అన్ని రకాల పుస్తకాలను అందుబా టులోకి తేనున న్నట్లు తెలిపారు. జిల్లా ప్రధాన గ్రంధాలయాన్ని అన్ని వసతులతో నిరి ్మంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు .ఈ కార్యక్ర మంలో ఆయన వెంట లైబ్రరీయన్ రవీం ద్రరెడ్డి ఉన్నారు.

## చంద్రబాబు అరెస్టుతో కలువాయిలో ఆగిన గుండె



**కలువాయి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు ,మాజీ ముఖ్య మం త్రి నారాచంద్రబాబునాయుడు అరెస్టు అయిన సంఘటనను జీర్ణించుకోలేక శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు తెలుగుదేశం పార్టీ బిసిసెల్ అద్యక్షులు బొలగర్ల చెన్నయ్య గుండెపోటుతో మృతి చెందిన సంఘటన తెలుగుదేశం నాయకుల్ని,కార్యకర్తలను గ్రామస్తులను కలిచివేసింది. సోమవారం చంద్రబాబునాయుడ్ని అరెస్టు చేసిన తరువాత చెన్నయ్య స్ట్రోక్‌కు గురై నెల్లూరులో ప్రవేటు వైద్యశాలలో చికిత్స పొందుతు మృతి చెందారు.ఈ సందర్బంగా వెంకటగిరి తెలుగుదేశం పార్టీనాయకులు డాక్టర్ బొలిగల మస్తాన్‌యాదవ్ మంగళవారం నాయకులతో కలిసి చెన్నయ్య మృతదేహానికి తెలుగుదేశం జెండా కప్పి పూలమాలతో ఆయన పార్ధివదేహానికి నివాళులర్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు 1983 నుండి తెలుగుదేశం పార్టీ అభిమానిగా చంద్రబాబునాయుడుకి వీరాభిమానిగా ఉంటు ఉపాధ్యాయ వృత్తికి పదవివిరమణ చెందిన తరువాత పార్టీకి తనవంతు సేవలు అందిస్తు ప్రత్యేక్ష రాజకీయాలలో అంకితబావంతో సేవలు చేశారని అన్నారు.రైతు కుటుంబానికి చెందిన చెన్నయ్య భార్య ఉపాధ్యాయురాలినిగా కుమారుడు,కుమార్తె వైద్యవృత్తిలో ఉన్నారు.ఆయన ఆత్మకు శాంతికలగాలని దేవుని ప్రార్ధిస్తు వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.మస్తాన్‌యాదవ్ తోపాటు నాయకులు అల్లంపాటి వేణుగోపాల్‌రెడ్డి, నూటేటి నరసింహులు,కండే శ్రీనివాస్‌యాదవ్, బిసి సంఘనాయకులు హరిబోయిన సుందరయ్యయాదవ్, సంకల రఘురామయ్య, నరాల సునీల్, తదితరులు ఉన్నారు.

## వైభవంగా పూలంగి సేవ

**కోవూరు, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో నవరాత్రి మహోతనసవాల్లో భాగంగా మంగళవారం స్వామివారికి రుద్రాభిషేకం, సహస్రనామార్చన కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు రాఘవాచార్యుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా వేణుంబాక రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు దండి సురేష్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## జగనన్నకు చెబుదాం 14వ తేదీకి వాయిదా

**నెల్లూరు అర్భన్, సెప్టెంబరు 12,ప్రభాతవార్త** ఈనెల 13వ తేదీ బుధవారం దగదర్తిలో జరగాల్సిన జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమం అనివార్య కారణాల వలన ఈనెల 14వ తేదీకి గురువారం వాయిదా పడిందని జిల్లా పరిషత్ సీఈఓ, నోడల్ ఆఫీసర్ జేకేసీ బి.చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రజలు దీనిని గమణించి గురువారం ఉదయం 10గంటల నుండి మండల పరిషత్ కార్యాలయంలో అర్జీలు జిల్లా కలెక్టర్‌కు నేరుగా అందజేయవచ్చుని ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు, దగదర్తి మండల అధికారులు సకాలంలో మండల పరిషత్ కార్యాలయానికి చేరుకుని అందుబాటులో ఉండాలని సీఈఓ తెలియజేశారు.

## కండలేరు ఎడమగట్టు కాలువను సందర్శించిన మంత్రి కాకాణి

**పొదలకూరు సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** కండలేరు ఎడుమగట్టు కాలువపై రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మంగళవారం పర్యటించారు. మండల పరిధిలోని కండలేరు ఎడమగట్టు కాలువ సందర్శనలో భాగంగా రైతులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అయ్యగారిపాళెంలో బీరసాగు, మామిడితోటను పరిశీలించి రైతులతో సాగు విషయాలు లాభనష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా నరసింహకండ్రికలో నిమ్మరైతులతో అలాగే కాలువగట్టున పంటలను సందర్శించారు. వర్షాలు సకాలంలో కురిసి నీరు సమృద్ధిగా ఉండడంతో పంటలు బాగా పండుతున్నాయని సాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేవని మంత్రితో రైతులు ఆనందాన్ని పంచుకున్నారు. కూరగాయలసాగులో భాగంగా బీరకాయాలను సాగుచేస్తున్న తుమ్మల కిషోర్‌తో మంత్రి కాకాణి ముఖాముఖిగా బేటి అయి ఎకరా సాగుకి ప్రస్తుత ఖర్చులకు అణుగుణంగా ఆదాయం ఏ మేరకు వస్తుంది ఏటువంటి సేంద్రియ పద్దతుల ద్వారా ఎటువంటి లబ్ది చేకూరుతుంది తద్వారా పండిన పంటకు మార్కెట్‌లో ఉండే డిమాండ్ గురించి రైతులతో సుమారు అర్ధగంటసేపు చర్చించారు. మూడు ఏకరాలలో బీరసాగు చేసిన ఆ రైతు ఏడాదికి సాగు ఖర్చు పోగా కుటుంబ అవసరాలు తీరతాయని ఇందుకు కారణం నాణ్యమైన కూరగాయాలు ఉత్పత్తి కావడమే కారణమన్నారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట వ్యవసాయాధికారులు ,మండల అధికారులు, ప్రజాప్రతినిదులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణను పూర్తి చేయాలి

**నెల్లూరు అర్భన్, సెప్టెంబరు 12,ప్రభాతవార్త** ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించడంతో పాటు నిర్ధేశించిన షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్‌కుమార్ మీనా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్‌కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశమై ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా రీవెర్ఫిరేషన్ ఆఫ్‌డిలీషన్స్, రాజకీయ పార్టీలు సమర్పించిన చనిపోయిన, డూప్లికేట్, బోగస్ ఓట్ల జాబితాపై వివరణ, హౌస్ టు హౌస్ వెర్ఫిరేషన్, ఎపిక్ జనరేషన్ అండ్ స్టేటస్, పెండింగ్‌లో ఉన్న ఫారం-6,7,8 వివరాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు నెల్లూరు కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నుండి కలెక్టర్ ఎం.హరినారాయణన్ పాల్గొని జిల్లాలో చేపడుతున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమ వివరాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికలఅధికారికి వివరించడం జరిగింది. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలో జనవరి 6,2022వ తేదీ నుంచి వచ్చిన డెట్ ఫిస్టింగ్ కేసులు అన్ని రీవెర్ఫికేషన్ చేసి, నిర్దేశిత గడువులోపు రీ వెర్ఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. రీ వెర్ఫికేషన్ ప్రక్రియలో ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ, తొలగింపులు కరెక్టుగా జరిగాయా లేదా అనేది ఇంటింటి పరిశీలన పటిష్టంగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి తెలిపారు. కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పెన్నా బ్యారేజీ వద్ద పోలీసులకు జనసేన నాయకులకు మధ్య ఘర్షణ

**-నేతల అరెస్టు, సంతపేట పోలీస్ స్టేషన్‌కు తరలింపు**

**-పోలీస్‌స్టేషన్ ఎదుట నేతల దర్నా ఆందోళణ, సిఐ తీరుపై మండిపాటు**

**నెల్లూరు,సెప్టెంబరు12 ప్రభాతవార్త-విద్య** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దూర్భషలాడిన గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ మనోహర్‌నాయుడు వాఖ్యలకు నిరసనగా మంగళవారం సాయంత్రం జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక రంగనాయకుల పేట పెన్నా బ్యారేజీ వద్ద నిరసన, దిష్టి బోమ్మను నీట ముంచే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ తరుణంలో సమాచారం అందుకున్న సంఘటనా స్థలానికి వచ్చిన సంతపేట పోలీస్‌స్టేషన్ సిఐ కళ్యాణ్‌రాజు అక్కడ నిరసన తెలుపున ్న నాయకులతో వాగ్వాదానికిదిగారు. ఈ క్రమంలో సిఐ జనసేన నేతలను తోసుకుంటూ జీపు ఎక్కించే ప్రయత్నం చేయగా పరిస్థితి చేయి దాటింది. ఈ క్రమంలో కొద్ది మేర ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. కాగా జనసేన నేతలను సంఘటనా స ్ధలంనుండి సంతపేట స్టేషన్‌కు తరలించగా తమ నాయకులు తక్షణం విడుదల చెయ్యాలని భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పోలీసు స్టేషణ్‌కు చేరుకుని ఆందోళణ నిర్వహించారు. ఈ సందర్బంగా గునుకుల కిషోర్ మాట్లాడుతు తమ అధినేతపై అనుచిత వాఖ్యలు చేయటాన్ని నిరశిస్తూ శాంతి యుతంగా పెన్నా బ్యారేజీ వద్ద నిరసన తెలుపునుత్న తమను సిఐ ఘర్షణ వాతావరణంలో స్టేషన్‌కు తీసుకురావటం దారుణమన్నారు. ప్రజా స్వామ్యంలో వారి భావాలను ప్రకటించే హక్కు అందరిని ఉంటుందని, చట్టం ఎవ్వరికి చుట్టం కాదన్నారు. తమ విష్టంలో పోలీసులు హద్దు మీరి ప్రవర్తించారని ఆవేదర వ్యక్తంచేశారు. తమ అధినేతను ఎవ్వరైనా ఏదైనా అంటే ఉపేక్షించబోమని హెచ్చరించారు. అనంతరం జనసేన నాయకలు పోలీసులు విడుదల చేశారు.

## విక్రముడి కార్యదక్షిత - సమస్యల పరిష్కారం దిశగా రెవెన్యూ సమస్యలు

**ఆత్మకూరు,సెప్టెంబర్12,ప్రభాతవార్త :** ఓ ప్రజా ప్రతినిధి తలుచుకుంటే ప్రజల సమస్యలను ఏ విధంగా పరిష్కరించవచ్చో ప్రతి సమస్య పరిష్కారానికి ఏ విధంగా చర్యలు తీసుకోవచ్చో ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభం నాటి నుండి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ప్రజలు తెలుపుతున్న సమస్య లపరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపి ప్రతి మండలంలో అధికారులతో రివ్యూ సమావేశాలు నిర్వహించడమే కాక తన కార్యాలయంలోనే ఈ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థతను ఏర్పాటు చేశారు.

వచ్చిన ప్రతి అర్జీకి ఒక గ్రీవెన్స్ నెంబర్ ఇచ్చి ప్రతి సమస్యను నమోదు చేసుకుంటూ సమస్య పరిష్కారమవుతుందా , తిరస్కరణకు గురవుతుందా అనే సమాచారాన్ని అర్జీదారులకు తెలిపేలా ఈ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో ప్రజలు తమ సమస్యలన్నింటిని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. అనుక్కదే తడువుగా ప్రతి గ్రామంలో ప్రతి గడపలో రెవెన్యూ సమస్యలను గుర్తించేందుకు వాలంటీర్లు , గ్రామ రెవెన్యూ అధికారులను జాబితాలను సిద్ధం చేయాలని మండల తహసిల్దార్ ద్వారా ఆదేశాలు జారీ చేయించారు. ఈసర్వే ద్వారా సిద్ధం చేసిన జాబితాలన్నింటిని జిల్లా కలెక్టర్‌తో కలసి జాయింట్ కలెక్టర్, ఆర్‌డిఒ, మండల తహసిల్దార్లతో సమీక్షలు నిర్వహించడం ద్వారా వేల సంఖ్యలో వచ్చిన సమస్య లపరిష్కారం దిశగా సాగుతున్నాయి. రోజుల వ్యవధిలోనే వీటిని పరిష్కరించే విధంగా నియోజకవర్గ రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ ఆదేశాలు జారీచేయడంతో నియోజకవర్గ రైతులు హర్షం వ్యక్తతం చేస్తున్నారు. ప్రతి మండలంలో తన దృష్టికి వచ్చిన సమస్యలతోపాటు తాను నర్వహించిన సర్వే ద్వారా గుర్తించిన సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి జిల్లా ఉన్నతస్థాయి అధికారులతో ఇప్పటికే రెండుమార్లు నిర్వహించిన సమీక్షలతో పరిష్కారం దిశగా సాగుతుండగా ఈనెల 23న జిల్లా కలెక్టర్‌తో రెవెన్యూ సమస్యలు పరిష్కారాలపై సమీక్ష నిర్వహించనున్నారు. దశబ్దాలుగా పేరుకుపోయిన రెవెనూయ సమస్యల రిష్కారంపై ఎమ్మెల్యే మేకపాటి చూపుతున్న చొరవ తో దాదాపు 20వేల రైతు కుటుంబాలకు మేలు జరగనుంది. దీంతో నియోజకవర్గంలో ప్రజలు, రైతులు ఆయన కార్యదక్షతకు హర్షం వ్యక్తం చేస్తూ హర్షాతిరేకాలను వ్యక్తం చేస్తున్నారు.

## నియోజకవర్గాల వారీగా రిలే నిరాహారదీక్షలు

**నెల్లూరు సెప్టెంబర్ 12, ప్రభాతవార్త-వైద్యం** చంద్రబాబును కావాలనే కుట్రపూరితంగా అరెస్టు చేసి రిమాండుకు పంపించిన నేపథ్యంలో మండల, నియోజకవర్గాల వారీగా రిలే నిరాహారదీక్షలు చేపట్టాలని మంగళవారం తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ అధ్యక్షతన జరిగిన నెల్లూరు జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో నేతలు తీర్మానం చేశారు. ఈ సమావేశానికి మాజీమంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని నియోజకవర్గాల మాజీ శాసనసభ్యులు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, జాతీయ, రాష్ట్ర, జిల్లాపార్టీ కార్యవర్గం, మండలపార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర మాట్లాడుతూ పోలీసులు ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, భయభ్రాంతులకు గురిచేసిన ఎక్కడ వెనుకడుగు వెయ్యకుండా బంద్‌ను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పోరాడేందుకు ధౌర్యం ఉన్నా పోలీసు కేసులు ఎక్కువైపోయాయని, దాంతోపాటు లాయర్ల ఫీజులు కూడా పెరిగిని వెనుకాడకుండా పార్టీ కోసం పనిచేయాలనే కోరిక అందరికి ఉందని, అయితే అదే సమయంలో అనేక ఇబ్బందులు కూడా ఉన్నాయన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తానే నాయకులు, కార్యకర్తల మీద ఉన్న కేసులను ఎత్తేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కేసుల గురించి బాధపడుతున్న కార్యకర్తల కోసం స్థానికంగా నాయకులు ఈ సమస్యపై మాట్లాడారన్నారు. అందుకే ప్రధాన నాయకులతో కలిసి పనిచేసేందుకు కార్యకర్తల కోసం పనిచేసేందుకు ఇప్పుడు కొత్త లాయర్లు కూడా వచ్చారన్నారు. ఎవరైతే మనపార్టీ కోసం కష్టపడి పనిచేశారో ఆ లాయర్లను కూడా గుర్తిస్తామన్నారు. చిత్తూరులో పరిస్థితి చాలా ఘోరంగా ఉందని అందుకోసమే కార్యకర్తల కేసుల కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తామని, కార్యకర్తల కేసుల నిధి కోసం నావంతుగా రూ.10లక్షలు ఇస్తున్నానన్నారు. కార్యకర్తలను ఎంత కష్టపడైనా కాపాడుకుంటామన్నారు. చంద్రబాబుని అక్రమ అరెస్టు చేసి అవినీతిపరుడుగా చిత్రీకరించేందుకు జైల్లో పెట్టాక ఇంతకుమించి పోరాడిది ఏమి లేదని, పార్టీ పిలుపునిచ్చిన మేరకు బాబు తిరిగి వచ్చేంత వరకు నిరంతరం మనం ఈ ప్రభుత్వంపై నిరసన తెలిపాలని, ఎన్ని ఆటంకాలు ఎదురైనా పోరాటాలను ఆపకూడదని ఆయన పిలుపునిచ్చారు. అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ జరుగుతున్న పరిణామాలు దృష్ట్యా మనమంతా ధైర్యంగా ఉండాలని, బాధ, ఆవేదన మనమనస్సులో ఉంటే సరిపోదని వాటిని మనం బయటకు వ్యక్తపరచాలన్నారు. బంద్ విజయవంతంగా జరిగినా చాలా చానల్స్ ఇంకా బాగా చెయ్యొచ్చని అంటున్నాయని, ధౌర్జన్యాలు చేయడం, దొమ్మీలు చేయడం టీడీపీ ఆలోచపన కాదన్నారు. చంద్రబాబుపై జరగుతున్న దుర్మార్గపు చర్యల గురించి సామాన్య ప్రజలకు వివరించి వారితో కలిసి పోరాడాలన్నారు. అనేకమంది నిరుద్యోగ యువతకు నైపుణ్యం కలిగించాలని ఒక మల్టీ నేషనల్ కంపెనీ తీసుకొచ్చి వారి భవిష్యత్తు బాగుండాలని, వారికి ఉద్యోగాలు కల్పించాలన్న మంచి ఆలోచనతతో స్కిల్ డెవలప్‌మెంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి తెలుగురాష్ట్రాలకు సీఎంగా పనిచేసి ఏ మచ్చలేని వ్యక్తి చంద్రబాబన్నారు. వైసీపీ నేతలు న్యాయస్థానాలనే మానిపులేట్ చేసి చంద్రబాబు రిమాండుకు పంపేలేశారని ఆయన ఆరోపించారు. బాబు ప్రజాక్షేత్రంలోకి వచ్చే వరకు నియోజకవర్గాల వారీగా రిలే నిరాహారదీక్షలు చేయాలన్నారు. జీమంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడుని కావాలనే అక్రమ కేసును నమోదు చేయించి, రిమాండ్‌కు పంపిన చేతకానిదద్దమ్మ జగన్ నువ్వు మనిషి పుట్టుక పుట్టి ఉంటే నిజాయితీగా, రాజకీయకీయంగా ఎన్నికల్లో ఎదుర్కొని నీ సత్తా ఏంటో నిరూపించుకోవాలే కాని అక్రమంగా కేసులు బనాయించి పైశాచిక ఆనందం పొంద చేతకాని వాళ్ళు చేసేపనని ధ్వజమెత్తాడు. దమ్ము, ధౌర్యం ఉంటే నేరుగా ఎదుర్కోవాలే కాని మీ చెంచాల చేత ఇంట్లో ఆడవాళ్లను తిట్టించడం వైసీపీ నాయకులకే చెల్లించదన్నారు. మీకు దమ్ముంటే ధర్మయుద్ధానికి రావాలని వైసీపీ నేతలను ఉద్ధేశించి సవాల్ విసిరారు. ఈ సమావేశంలో మాజీమంత్రి పొంగూరు నారాయణ, కురుగొండ్ల రామకృష్ణ, కంభం విజయరామిరెడ్డి, పాశం సునీల్‌కుమార్, పోలంరెడ్డి దినేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గుడిసెలు ఖాళీ చేసి వెళ్లిపోవాలని బిజెపి నాయకుడు

## బెదిరిస్తున్నాడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన గిరిజనులు

**కావలి రూరల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** గుడిసెలు ఖాళీ చేసి వెళ్లిపోవాలని లేకుంటే మీ అంతు చూస్తామని బిజెపి నాయకుడు పరుసు వెంకటేశ్వర్లు బెదిరిస్తున్నాడని బుడమగుంట ఎస్సీ కాలనీలోని గిరిజనులు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. కావలి బుడమగుంట ఎస్సీ కాలనీలో మంగళవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఏవైనా సమస్యలు తెలియజేయాలని ఎమ్మెల్యే కోరారు. అక్కడ నివసిస్తున్న గిరిజనులు వారి సమస్యను వివరించారు. ఇక్కడ గుడిసెలు వేసుకొని తాము జీవిస్తూ వుంటే బిజెపి నాయకుడు పరుసు వెంకటేశ్వర్లు గుడిసెలు ఖాళీ చేసి వెళ్లిపోవాలని లేకుంటే మీ అంతు చూస్తానంటూ బెదిరిస్తున్నారని ఎమ్మెల్యే ముందు వాపోయారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మీరెవరు ఖాళీ చేసి వెళ్లాల్సిన అవసరం లేదని తహశీల్దార్‌తో మాట్లాడి మీకు పట్టాలు ఇప్పించి కల్లు కట్టిస్తానని వారికి హామీ ఇచ్చారు. మీ వద్దకు వచ్చి ఎవరైనా బెదిరిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. మా నాయకులు, వాలంటీర్లు ఎల్లవేళలా అందుబాటులో వుంటారని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే హామీతో గిరిజనులు సంతోషంగా వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలిపారు.

## స్కూల్ గేమ్స్ క్రీడా పోటీలు నేటి నుండి

**ఆత్మకూరు, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోమండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ నజీర్‌బాషా ,హెచ్‌ఎం అనంతలక్ష్మి తెలిపారు. కబడ్డీ, ఖోఖో, త్రోబాల్, బాల్‌బాడ్మింటన్, యోగా, వాలీబాల్, షటిల్, టెన్నికాయిట్ అథ్లెటిక్స్‌లో అండర్ 14, 17బాలబాలికలకు ఎంపిక పోటీలు జరుగుతున్నాయన్నారు. మండలస్థాయిలో రాణించిన వారిని నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈపోటీల్లో ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని పిడి తిరుపతయ్య, సురేష్‌లు తెలిపారు. వివరాలకు 8008685873ని సంప్రదించాలని ఆయన తెలిపారు.

## పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలి



**చేజర్ల, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** గర్భిణీలు, బాలింతలు పోషక విలువలుండే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని చేజర్ల ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సురేఖ తెలిపారు. ఈసందర్భంగా జాతీయ పోషకాహార మాసోత్సవాల సందర్భంగా తూర్పుకంభంపాడు-2, అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. ఆత్మకూరు సిడిపిఒ జి.జైన్‌కుమారి , ఎసిడిపిఒ పి.సునీలత ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం పై అవగాహన కల్పిస్తున్నా మన్నారు. ఆదూరుపలి లసెక్టార్ పరిధిలోని ఏటూరు అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ సుబ్బరత్నమ్మఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవాలను నిర్వహించారు. పోషకవిలువలున్న ఆహారాన్ని తయారుచేసి గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఆకుకూరలు, పప్పుకూరలు క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏటూరు సర్పంచ్ కె.నాగభూషణమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్బురహ్మణ్యం, అంకయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎ.వి.రత్నమ్మ, సి.హెచ్.పద్మావతి , పి.కామేశ్వరి, సౌభాగ్యమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ గురువుకు సన్మానం



**చేజర్ల, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** మండలంలోని ఆదూరుపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల లో ఉత్తమ గణిత ఉపాధ్యాయుడు బి.సునీల్‌కుమార్‌ను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.వి.రమేష్‌బాబు ఆధ్వర్యంలో సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన బి.సునీల్‌కుమార్‌ను శాలువాలు, పూలమాలలు, బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో చేజర్ల ఎంఇఒ-2 మస్తానయ్య, కలువాయి ఎంఇఒ-2 శేషగిరిరావ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం



**నెల్లూరు టౌన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** తల్లి బిడ్డ సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జి.కవిత అన్నారు. సెప్టెంబరు 1వ తేదీ నుంచి 30వ తేదీ వకు జరిగే పోషణ మాసోత్సవాలను పురష్కరించుకుని సీడీపీఓ అన్నపూర్ణ ఆదేశాల మేరకు నెల్లూరు నగరం కోటమిట్ట సెక్టార్ అంగన్‌వాడీ కేంద్రంలో పొర్లుకట్ట 1.2 సెంటర్ల టీచర్లతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కవిత విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లులు, గర్భవతులకు ఆమె పోషణ మాసోత్సవాల విశిష్టతను తెలియజేశారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. శిశువు తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండే తల్లి సరైన పోషకాహారంతీసుకోవడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. గర్భవతులు క్రమం తప్పకుండా ఐరన్ మాత్రలు, అంగన్‌వాడీ సెంటర్‌లో వచ్చే పోషకాహారం తప్పకుండా తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ పోషణ మాసోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కోటమిట్ట సెక్టార్ టీచర్లు పద్మావతి, కల్పన, ఆయాలు, అనూష, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద చెరుకూరు గ్రామాన్ని అభివృద్ధి చేయండి



**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 2వ డివిజన్ పరిధిలోని పెద్ద చెరుకూరు గ్రామాన్ని అభివృద్ధి చేయాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు, ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డిని గ్రామస్తులు కోరారు. పెద్దచెరుకూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు నెల్లూరు పవన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు మంగళవారం నెల్లూరులోని ఎంపీ కార్యాలయంలో ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. సిమెంటు రోడ్లు, సైడు డ్రైన్స్ నిర్మాణాల కోసం అవసరమైన నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డిని కోరారు. ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి స్పందిస్తూ గ్రామంలోని ముఖ్య నాయకులు చర్చించి ఏ మేరకు నిధులు అవసరమవుతాయో అంచనాలు రూపొందించమని సూచించారు. అవసరాలను గుర్తించి నిర్మాణ పనులకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమస్యలపై తక్షణమే స్పందించి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చిన ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నెల్లూరు పవన్‌కుమార్‌రెడ్డి, రెండవ డివిజన్ కార్పొరేటర్ పి.రామ్‌మోహన్ యాదవ్, ఓ.మురళీమోహన్‌నెడ్డి, నెల్లూరు ప్రసన్న కుమారెడ్డి, పెద్ద చెరుకూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రూరల్‌లో విద్యుత్ సబ్‌స్టేషన్ల ప్రారంభం



**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కొండ్లపూడి, అక్కచెరువుపాడు, కోడూరుపాడు గ్రామాల్లో విద్యుత్ సరఫరా సమస్య పరిష్కరించేందుకు 11 కేవీ సబ్ స్టేషన్లను ఎంపీ, రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. కొండ్లపూడి గ్రామంలో నిర్మిసూఉ్తన్న జగనన్న కాలనీ ఫేస్ టూ కోసం 11 కేవీ, అక్కడచెరువుపాడు గ్రామంలో జరుగుతున్న కనస్ట్రక్షన్‌కు 11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టామన్నారు. అదే విధంగా కొండ్లపూడి గ్రామంలో వ్యవసాయం కోసం కరెంటు సమస్యలు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. కోడూరుపాడు గ్రామంలో కూడా విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణంకు పనులు జరుగుతున్నాయని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. అన్ని గ్రామాలకు విద్యుత్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామీణ రోడ్ల మరమ్మత్తులకు ఏడున్నర కోట్ల రూపాయల నిధులు కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ అధ్యక్షులు ఆనం విజయకుమార్‌రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, కార్పొరేటర్లు, ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, తాళ్లూరు అవినాష్, కోఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మోబినా, అబుబకర్, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, కొండ్లపూడి గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన



**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్‌లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా కందమూరు గ్రామంలో తారు రోడ్డు నిర్మాణ పనులకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కందమూరి గ్రామంలోని రూ.426 లక్షల రూపాయల నిధులతో తారు రోడ్డును నిర్మిస్తున్నామన్నారు. ములుముడి రోడ్డు నిర్మాణం కోసం రూ.7కోట్లు నిధులను మంజూరు చేశామని తెలిపారు. సచివాలయ నిధులు, ఎంపీ నిధులు, జడ్పీ నిధులు, ఇతర ప్రభుత్వ నిధుల ద్వారా గ్రామాల్లో అవసరమైన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని చేపడతామని ఎంపీ ఆదాల తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ అధ్యక్షులు ఆనం విజయకుమార్‌రెడ్డి, నెల్లూరు విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, కార్పొరేటర్లు ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మోబినా, అబుబకర్, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు



**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైసీపీ నెల్లూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు మొయిళ్ళ గౌరి సురేష్‌రెడ్డి తెలిపారు. పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి సూచనలతో లబ్ధిదారులకు నూతన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గౌరీ మాట్లాడుతూ టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీల పేరుతో లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు కాలయాపన చేసే వారిని గుర్తు చేశారు. సీఎం వైఎస్ జగన్ పాలనలో పార్టీలకు, కులమతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. అర్హత ఉండి ఏ కారణంచేతైనా అందకపోయినా వాలంటీర్ సహకారంతో దరఖాస్తు చేస్తే.. 6 నెలల్లో వస్తాయన్న భరోసాను ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా సచివాలయ వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. నూరు శాతం సంక్షేమ ఫలాలను అందించడం జగనన్న ప్రభుత్వానికే సాధ్యమన్నారు. ఎంపీ రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పెంచల్ నర్సారెడ్డి, రాజారెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేపై అవగాహన



**తోటపల్లిగూడూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమంపై ఆరోగ్య శాఖ పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబరు 20వ తేదీ నుంచి అక్టోబరు 31వరకు తహశీల్దార్, ఎంపీడీఓ టీమ్‌లు పర్యవేక్షణలో వరిగొండ, కోడూరు, పీహెచ్‌సీల పరిధిలో 15 హెల్త్ క్లినిక్‌ల ద్వారా ఏఎన్‌ఎం టీమ్, సీహెచ్‌ఓ టీమ్‌ల ద్వారా సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలన్న ప్రభుత్వ సంకల్పం ముఖ్య కారణమన్నారు. ఈ సర్వేలో సాధారణ వ్యాధులు దీర్ఘకాలిక వ్యాధులు గుర్తించి అవసరమైన వైద్యం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తహశీల్దార్ లావణ్య, ఎంపీడీఓ హేమలత, నారాయణరెడ్డి, వరిగొండ మెడికల్ ఆఫీసర్ నరసింహారావు, కోడూరు మెడికల్ ఆఫీసర్ భానుప్రియ, ఎంఈఓ జయరాంరెడ్డి, ఆరోగ్యశాఖ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పోషకాహార వారోత్సవాలు



**బిట్రగుంట, సెప్టెంబరు 12 ప్రభాతవార్త** బోగోలు మండలం జువ్వలదిన్నె సెక్టార్ పాతకడపాళెంలో మంగళవారం పోషకాహార వారోత్స వాల అవగాహన సదస్సు జరిగింది. సమావేశంలో సూపర్‌వైజర్ బి.వి.సుభాషిణి మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు తీసుకోవాల్సి న పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాతకడపాళెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె.సులోజాన్, ఉపాధ్యాయులు బి.వి. ఈశ్వరరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు వరలక్ష్మి, తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

## బిజెపి నేతల ఆధ్వర్యంలో మట్టి సేకరణ



**బిట్రగుంట, సెప్టెంబరు 12 ప్రభాతవార్త** బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం మండల బిజెపి అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు ఆధ్వర్యంలో బోగోలు మండలంలో పలు గ్రామాలలో మట్టిని సేకరిం చారు. దేశ రాజధానిలో చేపట్టే కార్యక్రమంలో సేకరించిన మట్టిని జిల్లా కమిటీ ద్వారా పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి మహిళా అధ్యక్షురాలు నూకసాని రాజ్యలక్ష్మితో పాటు పలువురు మండల, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఏజీఈజేయు సభ్యత్వ నమోదు కార్యక్రమం

**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 12,ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్స్ యూనియన్(ఏపీఈజేయు) శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కమిటీకి సంబంధించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టనున్నట్లు నెల్లూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉడతా రామకృష్ణ, పిగిలం నాగేంద్రలు సంయుక్తంగా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ సెప్టెంబరు 16,17వ తేదీల్లో నెల్లూరు నగరంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం పక్కన, ఎల్ఐసీ ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న సీసీ ఎస్‌నగర్‌లోని స్ప్రైడ్ న్యూస్ మాస పత్రిక కార్యాలయంలో ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం జరగనున్నట్లు తెలిపారు. ఎడిటర్లు, స్టాఫ్ రిపోర్టర్లు, సబ్ ఎడిటర్లు, జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టులు, ఫొటో జర్నలిస్టులు సభ్యత్వాలు పొందాల్సి ందిగా కోరుచున్నామన్నారు. యూనియన్‌లో ఉన్న పాత సభ్యులు సభ్యత్వం పునరుద్ధరణకు 50 రూపాయలు కొత్తగా సభ్యులుగా యూనియన్‌లో చేరే వారు 150 రూపాయలు చెల్లించి తగు రసీదు పొందాలని వివరించారు. సభ్యత్వాల నమోదు అయిన వెంటనే 5వ జిల్లా మహాసభను త్వరలో నిర్వహించనున్నామని వివరించారు. సమావేశంలో కోశాధికారి తుమ్మా రమేష్, రాష్ట్ర నాయకులు పీజే రమేష్‌రెడ్డి, ఎస్డీ జావీద్, సలహాదారు జి.ప్రతాప్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు వెలసిరి కుమార్, ఉపాధ్యక్షులు సీహెచ్ సరళమ్మ, డి.వరప్రసాద్, కార్యదర్శి మధు సూదన్‌రావు, కమిటీ సభ్యులు షేక్ రిజ్వాన్, కూరకు గోపి తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచి ఆటలపోటీలు



**జలదంకి, సెప్టంబర్12, ప్రభాతవార్త:** స్కూల్ గేమ్స్ పెడరేషన్ కిం ద నేటినుంచి ఆటలపోటీలు నిర్వహించనున్నట్లు జలదంకి పి.డి రమేష్ తెలియజేశాడు. మంగళవారం స్తానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రధానోపాద్యాయుడు కొండారెడ్డితో కలసి ఆయన ఈపోటీలగూర్చి తెలిపాడు .అండర్14 ,అండర్17 ,కేటగిరీలకింద గ్రామ జట్.పి.హైస్కూల్ క్రీడామైదానంలో బాల్ బ్యాట్‌మెంటన్, షటిల్,టెన్నికాయిడ్,త్రోబాల్‌వాలీబాల్ తది తర క్రీడలలో పోటీలు జరుగుతాయని ఆశక్తికలవారు పాల్గొని తమక్రీడా ప్రతిభను చాటుకొని ఎంపికకావాలని ఆయన కోరా రు.

మండలలస్థాయి విజేతలు 20న వింజమూరులో జరిగే ని యోజకవర్గ స్తాయి పోటీలలో పాల్గొనాల్సి వుంటుందని అన్నారు.అనంతరం జిల్లాస్తాయిలో కూడా ఎంపికలు వుంటాయని వివరించారు.

## చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక జాగ్రత్తలు

**కోవూరు, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యనభ్యసిస్తున్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ పట్ల అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ రవిబాబు అన్నారు. కోవూరు ప్రాథమిక ఉప కేంద్రం పరిధిలో మంగళవారం ఆయన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగమన్నారు. దీర్ఘకాలిక వ్యాధితో బాధ పడుతున్న రోగులు క్రమం తప్పకుండా మందులు తీసుకోవాలన్నారు. అదేవిధంగా గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## తమిదపాడులో పశువిజ్ఞానబడి



**వింజమూరు, సెప్టెంబర్12,ప్రభాతవార్త:** వింజమూరు మండలం తమిదపాడు గ్రామంలో మంగళవారం పశు విజ్ఞానబడి కార్యక్రమాన్ని పశువైద్యాధికారి కొమ్మి కోటేశ్వరరావ్ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈకార్యక్రమంలో పశుపోషకులకు సలహాలు, సూచలను అందజేశారు. ముందస్తుగా పశువులకు వ్యాధుల రాకుండా వేయాల్సి న టీకాల గురించి , ప్రభుత్వం ఏర్పాటు చేసిన పశు అంబులెన్స్ సేవల గురించి వివరించారు. జీవాలకు నట్టనివారణ మందు తాగించడం, టీకాలు వేయించడం , పశువులకు వచ్చే పొదుగువాపు వ్యాధి నివారణకు తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి వివరించారు. జీవాలకు వచ్చే నోటిజబ్బు కు అవసరమైన 650 రూపాయల విలువలకగిన 50డోసుల ఇంజక్షన్‌లు ప్రభుత్వమే ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈఅవకాశాన్ని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పశువైద్య సహాయకులు జి.కృష్ణ, హజరత్తయ్య,భార్గవ్, మహేష్, తమిదపాడు, కాటేపల్లి గొర్రెల సంఘం అధ్యక్షుడు పోటు గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికను శుభ్రం చేసిన వైసీపీ నేతలు

**కోవూరు, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు గ్రామంలోని కామాక్షమ్మ కాలనీలో స్మశాన వాటిక ప్రాంతంలో చెత్తా చెదారం , పిచ్చి చెట్లు మొలిచి ఉండడంతో కోవూరు ఎమ్మెల్యే ప్రస న్నకుమార్‌రెడ్డి సూచనల మేరకు పాటూరు వైసీపీ నేతలు వారునడ సభ్యులు పి. వెంకట ప్రసాద్, రామలింగయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు మల్లికార్జున ఆధ్వర్యంలో తమ సొంత నిధులతో మంగళవారం శుభ్రం చేసే కార్యక్రమాన్ని జేసీబీతో చేపట్టారు. దీంతో ఆ ప్రాంత వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున తదితరులు ఉన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతం చేయాలి

**కోవూరు, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్య సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వాటిని పరిష్కరించడానికే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించడం జరిగిందని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం మండలంలోని సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు అంగన్‌వాడీ సూపర్‌వైజర్లతో ఈ పథకం పై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష క్యాంపెయిన్ కార్యక్రమం ఈ నెల 15 నుంచి ప్రారంభమవుతుందన్నారు. వలంటీర్లు, మహిళా పోలీసులు, తమ పరిధిలోని గృహాలను సందర్శించి అక్కడ ప్రజలకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించడమే కాకుండా యాప్‌లో వారి ఆరోగ్య వివరాలను నమోదు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఏఎన్ఎం వైద్యాధికారులు ఏ రోజు ఆయా ప్రాంతాలను సందర్శిస్తారో ముందుగా వారికి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 30వ తేది నిర్వహించే వైద్య శిబిరాల్లో గ్రామాల వారీగా తేదిలు నిర్వహించి ముందుగా గుర్తించిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైతే ఆరోగ్య శ్రీ ద్వారా రెఫెరల్ ఆస్పత్రికి పంపించి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ ఆరోగ్య శిబిరాల్లో నాలుగు రకాల సంబంధించిన మంచి వైద్యులు ఉంటారన్నారు. దీనికి సంబంధించి పంచాయతీ కార్యదర్శులు , వారివారి పరిధిలో ఉన్న వలంటీర్లకు జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన కల్పించేలా కృషి చేయాలన్నారు. అదేవిధంగా ఈ జగనన్న ఆరోగ్య సురక్షకు సంబంధించి ఇంటింటికి బ్రోచర్లు పంపిణీ చేసి ఆరోగ్య శ్రీ పథకం యొక్క వినియోగం , ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాలని వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్, డాక్టర్ రవిబాబులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో-2 వై. చెంచులక్ష్మమ్మ, తదితరులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై బిజెపి స్పందించకుంటే ఉద్యమం



**నెల్లూరుఅర్బన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న పార్లమెంటు సమావేశంలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్‌పి ఎమ్మార్పీయస్ జిల్లా ఇన్‌చార్జ్ సూరిపాక వాసుదేవరావు మాదిగ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంపైన కేంద్రంలో ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రంలో పాలక, ప్రతిపక్ష పార్టీలు ఎస్సీ వర్గీకరణపై ఒత్తిడి పెంచాలని ఆయన అభ్యర్థి చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం బయట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారంతో నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని 9 సంవత్సరాలు గడుస్తున్నా వర్గీకరణ చేపట్టకపోవడం మాదిగల సమస్యల పట్ల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. ఎస్సీ వర్గీకరణపై స్పందించకుంటే పోరాటం ఉధృతం చేస్తామని, మాదిగల సత్తా ఏమిటో రానున్న ఎన్నికల్లో తమ ఓటు ద్వారా తెలియపరస్తామని హెచ్చరించారు. ఈ నెల 22 వరకు ఈ దీక్షలు జిల్లా స్థాయి నుంచి నియోజకవర్గ, మండల స్థాయి వరకు దీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ దీక్షలో ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా కోకన్వీనర్ కోళ్లగట్ల రమేష్ మాదిగ, ఎమ్మార్పీయస్ జిల్లా కోకన్వీనర్ సూరిపాక ఉదయ్‌కృష్ణ మాదిగ, ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు గంటపట్ల లక్ష్మమ్మ మాదిగ, ఎమ్మార్పీయస్ నాయకులు నందిపోగు వెంగళరావు మాదిగ, ఎంఎంఎస్ జిల్లా కోకన్వీనర్ మంద స్వాత, వడ్లపల్లి రమణమ్మ, కె.మణి, ఎస్.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలపై అవగాహన



**నెల్లూరుటౌన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** నెల్లూరు న గరంలో సెప్టెంబరు 1వ తేది నుండి 30వ తేది వరకు ఐసీడీయస్ ఆధ్వర్యంలో పోషక ఆహార వారోత్స వాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం వేదాయపాళెంలోని గాంధీనగర్ ప్రాంతాలకు చెందిన అంగన్‌వాడీ సిబ్బందితో ఈ ప్రాంతానికి చెందిన గర్భిణీలు, బాలింతలకు పోషక విలువలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీయస్ సూపర్‌వైజర్ సుజాత మాట్లాడుతూ ప్రతి గర్భిణీ కూడా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని భుజించాలని, అందువలన ప్రసవ సమయంలో వచ్చే సమస్యలను ఎదుర్కొనవచ్చని తెలిపారు. అలాగే ప్రసవానంతరం తల్లి, పిల్లలకు ఇద్దరు కూడా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు వీలుగా వైఎస్ఆర్ పోషణ్ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిందని ఈ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతి ఒక్కరూ కూడా తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం గీత, అంగన్‌వాడీ ఉద్యోగులు సుజాత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే 15 నుండి



**వింజమూరు, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** వింజ మూరు మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే ఈనెల 15నుండి ప్రారంభమవుతుందని ఎంపిడిఓ రాజేష్‌బాబు తెలిపారు. మంగళవారం వింజమూరు మండల పరిషత్ సమావేశ మంది రంలో జరిగిన సమీక్షాసమావేశానికి అడిషనల్ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ బ్రిజిత, చాకలికొండ వైద్యాధికారులు మురళీధర్, సృజన లు హాజం్యయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కార్యదర్శులు, వాలంటీర్లు , ఎఎన్ఎంలు, కమిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆశకార్యకర్తలు వారి వారి సచివాలయ పరిధిలో సర్వే కార్యక్రమాన్ని నిర్వహిం చాల న్నారు . సర్వేలో ఆరోగ్యసమస్యలున్నవారికి టోకన్లు అందజేయాలన్నారు . ఈనెల 30నుండి జరిగే క్యాంప్‌లకు వారు వచ్చే విధంగా చూడాలనా న్నరు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతోప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకాన్ని సమర్ధవంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో రెండు టీమ్‌ల ద్వారా ఈకార్యక్రమాన్ని పర్యవేక్షిస్తుంటారన్నారు. మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలోని ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు , వారి ఆరోగ్య అవసరాలను తెలుసుకొని తక్షణమే పరిష్కరించేందుకు ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. వాలంటీర్లు ప్రతి ఇంటిని సందర్శించి వారి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవడం ద్వారా ఎఎన్ఎంలు వారిని పరిక్షించి ఆరోగ్య అవసరాలను గుర్తించి ఆరోగ్యక్యాంప్‌కు తీసుకువస్తారన్నారు. ఈక్యాంప్‌లో స్పెషలిస్ట్ డాక్టర్లచే పరిక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స లు చేస్తారన్నారు. ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. తీవ్రమైన అనారోగ్యం ఉన్నవారికి పరిక్షలు నిర్వహించి మెరుగైన చికిత్సకై కార్పోరేట్ హాస్పెటల్స్‌కు పంపుతారన్నారు. ఈకార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది , ఎఎన్ఎంలు, ఆశవర్కర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సాల్మాన్‌పురంలో న్యాయవిజ్ఞాన సదస్సు




**బుచ్చి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని సాల్మాన్‌పురంలో వరల్డ్ హ్యూమన్ రైట స్ చైర్మన్ సుబ్బారెడ్డి ఆద్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా లోక్ అధాలత్ సెక్రటరీ,సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి, జిల్లా ఎస్‌సి,ఎస్‌టి,కోర్టు పిపి కె. జగదీశ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రాజశేఖర్,డిప్యూటి తహసిల్దారు విజయ్‌కుమార్,ఎంపిడిఓ పెంచలశ్యామ్ ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా న్యాయమూర్తులు లోక్ అదాలత్,చట్టాల గురించి ,హక్కుల గురించి ప్రజలకు వివరించారు. ఆస్తి హక్కులో మహిళలకు కూడా సమాన హక్కు కలిగి ఉంటుందని ఆమె పేర్కున్నారు.కేసుల విషయంలో ప్రజలకు ఎటువంటి సలహాలు,సూచనలు ఇచ్చేందుకు లోక్ అదాలత్ ముం దుంటుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు చేవూరు వినయ్‌నారాయణ, ఎఎస్ఐ విశ్వనాద్, వ్యవసాయ సలహామండలి చైర్మన్ ఎం జయరా మిరెడ్డి, స్కూల్ కమీటిసభ్యులు కె.శ్రీనివాస్‌యాదవ్, పంచాయితీ వార్డు సభ్యులు ఎస్ అంకిరెడ్డి,ఎం పద్మ మ్మ, విఆర్ఓ పార్ధసారధి, పెనుబల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పెనుబల్లి పాఠశాలలో చదివిని 10వతర గతి విద్యార్ధిని కె వైష్ణవికి 515 మార్కులు సాధించినందుక న్యాయమూర్తి శాలువా కప్పి సన్మానించారు.

## నూతన పెన్షన్లు పంపిణి చేసిన మైనార్టీనాయకులు



**పొదలకూరు సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** పట్టణంలోని బిట్-1 పరిధిలోని రమణారెడ్డి నగర్‌నందు నూతనంగా పెన్షన్ కోసం ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు పెన్షన్‌ను బిట్-1 సచివాలయం కన్వీనర్ ఎస్‌కె అంజాద్ లబ్దిదారులకు నగదు అందజేశారు. ఇటీవల రా ష్ట్రంలో జగనన్న చెబుదాం కార యక్రమంలో భాగంగా వివిద రకాల సమస్యలకు పరిష్కారంలో అంతర్భాంగా పెన్షన్ల కోసం ధరఖాస్తు చేసుకున్న అర్హులైన వారిని గుర్తించి వారికి కూడా పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని ఈ మేరకు రమణారెడ్డి కాలనీలో ధరఖాస్తు చేసుకున్న కరెంటు పాపయ్య వంటి లబ్దిదాలరుకు పెన్షన్ మంజూరు అయిందని దానిని పంపిణి చేస్తున్నట్లు అంజాద్ తెలిపారు.లబ్దిదారుడు పాపయ్య మాట్లాడుతు రమణారెడ్డి కాలనీ యందు ఏటువంటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు రమణారెడ్డి కాలనీ వాసుల అవసరాలకోసం సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున ్న పొదలకూరు ముస్లీం నాయకుడు ఎస్‌కె. అంజాద్‌కి లబ్దిదారులు ధన్యవాదాలు తెలిపారు.

## పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలి



**కావలి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త** ఈ నెల 18 నుండి జరగనున్న అత్యవసర పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్దత కల్పించి బిజెపి మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నేతలు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాలతో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కావలి నియోజకవర్గ స్థాయి రిలేనిరాహారదీక్షలు కావలి తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా మంగళవారం నిర్వహించారు. ఎంఎస్‌పి కావలి నియోజకర్గం కన్వీనర్ ఏసురత్నం మాదిగ, ఎంఎస్‌పి కావలి మండల కన్వీనర్ కత్తి శివయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ బోగోలు మండల కన్వీనర్ మహేష్ మాదిగ, మల్లికార్జున, సాంబశివరావు, మందా వెంకటేశ్వర్లు, ఎంఇఎఫ్ జాతీయ నాయకులు, ఎంఎస్‌పి జిల్లా నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి 2014 ఎన్నికల మేనిఫెస్టోలో తాము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో వర్గీకరణకు చట్టబద్దత కల్పిస్తామని చెప్పారన్నారు. ఇచ్చిన హామీ నేటికి 9 సంవత్స రాలు అవుతున్నా వర్గీకరణ చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఎలాంటి పోరాటాలు, ఉద్యమాలు చేయని అనేక బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టుకొని ఆమోదాలు చేసుకుంటుందన్నారు. 28 సంవత్స రాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్నా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించక మాదిగలకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కుతూ మాదిగలకు అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 18 నుండి 22వ తేది వరకు జరిగే పార్లమెంట్ సమావేశాలలో వర్గీకరణకు చట్టబద్దత కల్పించకపోతే బిజెపి పార్టీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బోగోలు, అల్లూరు, కావలి మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావలి 3వ వార్డులో నూతన పెన్షన్లు పంపిణీ



కావలి రూరల్, సెప్టెంబరు 12 ప్రభా తవార్త కావలి పట్టణంలోని 3వ వా ర్డులో వార్డు ఇన్‌చార్జ్ మండలి కృషా ్ణరావు ఆధ్వర్యంలో మంగళవారం వార్డు లోని 9 మందికి కావలి ఎమ్మెల్యే రా మిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకా రం తో నూతన పెన్షన్లు పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా మండలి కృష్ణారావు, వై సిపి నాయకులు నాయబ్ రసూల్‌లు మాట్లాడుతూ కావలి ఎమ్మెల్యే రామి రెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకారంతో 3వ వార్డులో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. పార్టీలకు, కులమ తాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని తెలి పారు.రాబోవు ఎన్నికలలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని, ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, సిబ్బంది, వాలంటీర్లు, పెన్షన్‌దారులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ ఎంపికలు

**వింజమూరు, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** వింజమూరు మండల పరిధిలోని అన్ని పాఠశాలలకు సంబంధించి స్కూల్ గేమ్స్ ఎంపికలు నిర్వహించబడతాయని మండల విద్యాశాఖాధికారులు జ్యోతి, మధుసూధన్‌రెడ్డిలు తెలిపారు. వింజమూరు బాలుర ఉన్నతపాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 14,15,16 తేదీల్లో అండర్14, అండర్ 17 బాల,బాలికల క్రీడలు నిర్వహిస్తారన్నారు. 14న అథ్లెటిక్ , ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్స్, 15న కబడ్డీ, బాల్‌బాడ్మింటన్, త్రోబాల్ పోటీలు, 16న ఖోఖో, టెన్నికాయిట్, షటిల్ బాట్మింటన్, యోగా పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో బాల బాలికలు పాల్గొనవచ్చని కోఆర్డినేటర్లు ఆర్.అంజయ్య, పిడి ఎం.తిరుపాల్‌రెడ్డి తెలిపారు.

## వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు

**కోవూరు, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ట్రాన్స్‌కో ఉద్యోగులు ముందుకు సాగాలని కావలి ట్రాన్స్‌కో డీఈ విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కోవూరులోని ఏడీఈ కార్యాలయంలో మంగళవారం ఆయన కావలి ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలోని ఏడీఈలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు కూడా ట్రాన్స్‌కోకు చెల్లించాల్సిన విద్యుత్ చార్జీలను సకాలంలో చెల్లించేలా దృష్టి పెట్టాలన్నారు. నూతనంగా పంచేడు , సిరిపురం గ్రామాల్లో 33/11 కేవీ సబ్‌స్టేషన్లు మంజూరు కావడం జరిగిందన్నారు. ఆర్డీఎస్ఎస్ కింద కోవూరులోని పాత సబ్‌స్టేషన్ నుంచి కొత్త సబ్‌స్టేషన్ వరకు 3 కిలోమీటర్ల మేర నూతన లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బుచ్చి మండలంలో 132 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ప్రస్తుతం కావలి ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలో 120 కోట్ల మేర విద్యుత్ బకాయిలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈలు సతీష్‌బాబు, శ్రీనివాసులు, కృష్ణ మోహన్‌రావు, భాను నాయక్, ఏఈలు ఉన్నారు.

## నూతన సాంకేతిక పద్ధతులపై విద్యార్థులు దృష్టి సారించాలి

**కోవూరు, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** సాంకేతిక రంగంలో వస్తున్న నూతన మార్పులపై ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించాలని అనంతపూర్ ఎస్‌కే యూనివర్శిటీ ఇంక్యుబేషన్ సీఈవో డాక్టర్ శివకి రణ్ అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ అనే అంశంపై ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంటర్‌ప్రెన్యూర్ ఎకో సిస్టమ్‌లో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ సందర్భంగా ఈ అంశంపై విద్యార్థుల ఆలోచనలను స్వీకరించి అర్హులైన విద్యార్థులకు ఇగ్నే ట్-6.0 కార్యక్రమానికి ఎంపిక చేయడం జరుగుతుందని కళాశాల ఐఐసీసీ విభాగాధిపతి డాక్టర్ పి. చక్రపాణి తెలిపారు. డాక్టర్ శివకిరణ్‌ను కళాశాల యాజమాన్యం శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, విభాగా ధిపతులు, విద్యార్థులు ఉన్నారు.

## సామూహిక వరలక్ష్మి వ్రతాలు

బిట్రగుంట, సెప్టెంబరు 12 ప్రభాతవార్త మండల కేంద్రమైన బోగోలులోని స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో శ్రావణ మాసం చివరి మంగళవారం సామూహిక వరలక్ష్మివ్రతాలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న మహిళలకు సాయిబాబా మందిర కమిటీ తరపున లక్ష్మిదేవి ప్రతిమ కల్గిన డాలర్‌తో పాటు కుంకుమ, పూజా సామాగ్రిని ఉచితంగా అందజేశారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ ఆనందసాగర్ ఆధ్వర్యంలో సాయిసేవకుల పర్యవేక్షణలో నిర్వహించారు.






## విద్యార్థి చదువుకు ఆర్థిక సహాయం



**బుచ్చి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగోపాలకృష్ణయ్యక స్కూల్‌లో చదువుకుంటున్న పవన్ స్థానిక మంగళకట్ట గిరిజన కాలనీకి చెందిన విద్యార్థికి పీజు నిమిత్తం పది వేల రూపాయాలు బెస్ట్ ప్రెండ్స్ అసోసియేషన్ వారు అందజేశారు.

అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రంతుల్లాభాషా వైస్ ప్రెసిడెంట్ బాల కేశవులు, ట్రెజరర్ డాక్టర్ సివి రమణ ,అసోసియేట్ మెంబర్ మహబూభాషాలు విద్యార్ది తల్లికి నగదు అందజేశారు.ఈ సందర్భంగా రంతుల్లా మాట్లాడుతు బెస్ట్‌ప్రెండ్స్ అసోసియేషన్ ఇలాంటి పేద విద్యార్థులకు చదువుకు ఆర్ధిక సహకారం అందించే విషయంలో ముందుంటుందని అన్నారు. విద్యార్థులు కష్టపడి బాగా చదివి ఉన్నత స్దితికి రావాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ ,ఉపా ధ్యాయులు సురేఖ, ఆమని,గిరిజ, తదితరులు పాల్గోన్నారు.

## రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా చేసుకుందాం

**కావలి రూరల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని 22వ వార్డు వైసిపి ఇన్‌చార్జ్, వైసిపి జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 22వ వార్డు సచివాలయంలో మంగళవారం డాక్టర్ వైఎస్ఆర్ పెన్షన్లను వార్డు ఇన్‌చార్జ్ గంధం ప్రసన్నాంజనేయులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంధం మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకారంతో 30 మందికి వివిధ రకాల నూతన పెన్షన్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా వుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేద వాడికి సంక్షేమ పథకాలు అందించడంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ముందుండి పార్టీకి, జగన్మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి మంచి పేరు తీసుకురావాలన్నారు. రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది బి.సురేష్, మల్లికార్జున, వార్డు వాలంటీర్లు హైమావతి, రామ్‌దుర్గ, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేశారంటు ఫిర్యాదు

**ఉదయగిరి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం గండిపాళెం గ్రామానికి చెందిన పాముల తిరుపతయ్య,పాముల ఆదిలక్ష్మమ్మ తమని అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దాడి చేశారంటు పోలీస్స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.ఎస్ఐ వివరాల మేరకు గతంలో ఒ విషయంపై పాముల తిరుపతయ్య,పామల ఆదిలక్ష్మమ్మలకు అదే గ్రామానికి బైనబోయిన వెంగమ్మ,బైనబోయిన ప్రసాద్,బైన బోయిన కొండమ్మలకు వివాదం నెలకొని వున్నట్లు తెలిపారు.ఈనేపద్యంలో పాముల ఆదిలక్ష్మమ్మ,తిరుపతయ్యలు తమ పైన ఆముగ్గరు దాడి చేశారని వారు పిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈ సంఘటనలో పాముల ఆదిలక్ష్మమ్మ తలకు తీవ్రగాయాం కాగా ఆమెను ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలలో ప్రాధమిక చికిత్స అందించి ఆరోగ్య మెరుగు పడకపోవడంతో నెలూరు వైద్యశాలకు తరిలించినట్లు తెలిపారు.దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నేడు మంత్రి చేతులు మీదుగా అబివృద్ధి కార్యక్రమాలు

**పొదలకూరు సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** పొదలకూరు పట్టణంలోని నూతనంగా నేర్మించిన సచివాలయాన్ని బుధవారం రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విచ్చేస్తున్నట్లు పొదలకూరు ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి పేర్కున్నారు.అలాగే రైతు బజార్ కేంద్రాన్ని కూడా ప్రారంభోత్సవం చేస్తారని ఈకార్యక్రమంలో పార్టీనాయకులు,కార్యకర్తలు అందరు పాల్గోనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పాటూరులో నా మట్టి- నాదేశం

**పాటూరు(కోవూరు,) సెప్టెంబరు 12 ప్రభాతవార్త** ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాలతో కోవూరు మండలం పాటూరు గ్రామంలో మంగళవారం ఇంటింటికీ వెళ్లి మట్టిని సేకరించే కార్యక్రమాన్ని బీజేపీ గిరిజన మోర్చా నేతలు చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాల నుంచి సేకరించిన ఈ మట్టితో ఢిల్లీలో నిర్మిస్తున్న అమృత వనంలో విగ్రహాల నిర్మాణానికి ఉపయోగిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు రఘురామయ్య, నేతలు నగేష్, పెంచల్‌రెడ్డి, మల్లికార్జున, రమణారెడ్డిలు ఉన్నారు.

## 14 నుండి స్కూల్ గేమ్స్ ఎంపికలు

**వరికుంటపాడు,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడాకారుల ఎంపికలు 14,15 వ తేదిల్లో తిమ్మారెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో జరుగునున్నాయనీ పీడి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.ఈ ఎంపికలలో అండర్ -14,అండర్ -17విభాగాలకు 13 న అథ్లెటిక్స్, (ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్స్),14 వ తేదిన కబడ్డీ,ఖోఖో ,వాలీబాల్ ,త్రోబాల్,బాల్ బ్యాడ్మింటన్,టెన్నికాయిట్,షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేస్తామనీ ,కాబట్టి మండలంలోని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలనీ పీడి రాజేంద్ర కోరారు.

## టీడీపీ అధికారంలోకి రావడం జగన్ జైలుకు వెళ్ళడం ఖాయం



**నెల్లూరు సెప్టెంబర్ 12, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి చంద్రబాబు సీఎం అవడం ఖాయమని, జగన్ జైలుకు వెళ్ళడం అంతే ఖాయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ రావడంతోనే అందరి లెక్కలు తేలుస్తామన్నారు. చంంద్రబాబు రిమాండు నేపథ్యంలో ఇచ్చిన బంద్ విజయవంతం అయిందన్నారు. అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నం చేసినా వారి కళ్లు కప్పి నిరసనలు తెలియచేశామన్నారు. మమ్మల్ని అడ్డుకునే దమ్ము, ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదన్నారు. తన కుటుంబాన్ని చంపేస్తానని రాజకీయ సైకోలు ఫోన్ చేసి బెదిరిస్తున్నారని పదేపదే మూడు నంబర్ల నుంచి కాల్స్ వస్తున్నాయని తనను దుర్భాషలాడారన్నారు. అలంటి సైకోలకు, వారి చేత ఫోన్లు చేయించి పిల్లబచ్చాగాళ్ళకు భయపడే ప్రసక్తేలేదన్నారు. దమ్ముంటే గాంధీబొమ్మ సెంటర్ కి రావాలని కోటంరెడ్డి మీసం మెలేశాడు, స్కిల్ డెవలప్‌మెంటులో అవినీతి జరిగిందని దొంగ డాక్యుమెంటులు సృష్టించుకుని చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారని ఆరోపించారు. వైసీపీ క్యాడర్ అంతా కొన్ని నెలలు ఓపిక పడితే వడ్డీతో సహా అంతా తిరిగి చెల్లిస్తామని శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఈ సమావేశంలో నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, కప్పిర శ్రీనివాసులు, ఉచ్చి భువనేశ్వర్‌ప్రసాద్, అంచూరు శ్రీనివాసులునాయుడు, మొయినుద్దీన్, ప్రశాంత్ పి అజయ్‌రెడ్డి, పెంచిల్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌కె దాబా యజమాని సంద్రా వాసుని రిమాండ్‌కు తరలింపు

**కావలి రూరల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త** దాబాలో అక్రమంగా మద్యం తాగిస్తున్నాడని ఆర్‌కె దాబా యజమాని సంద్రా వాసు, మరో ఇద్దరుపై కావలి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలావున్నాయి. కావలి రూరల్ మండలం సర్వాయపాళెం క్రాస్‌రోడ్డు జాతీయ రహదారి పక్కన వున్న ఆర్‌కె ఫ్యామిలీ దాబా యజమాని సంద్రా వాసు తన దాబాలో కస్టమర్లను రాబట్టుకునేందుకు మద్యం తాగిస్తున్నట్లు సమాచారం అందడంతో కావలి రూరల్ సిఐ రాజేష్ ఆదేశాల మేరకు రూరల్ ఎస్ఐ సుమన్ తన సిబ్బందితో ఆర్‌కె ఫ్యామిలీ దాబాలో సోదాలు నిర్వహించారు. దాబాలో మద్యం తాగుతున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని బ్రీతింగ్ అన్‌లైజర్ ద్వారా చెక్ చేసి ఆ ఇద్దరిపైన, దాబా యజమానిపైన కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని తెలిపారు. కావలి మండలంలోని జాతీయ రహదారిపై వున్న దాబా హోటళ్ళల్లో మందు తాగడం, అమ్మడం చట్ట ప్రకారం నేరమని ఎవరైనా ఈ నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంతని కావలి రూరల్ సిఐ రాజేష్, ఎస్ఐ సుమన్‌లు హెచ్చరికలు చేశారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ను జయప్రదం చేయండి

**దుత్తలూరు (వరికుంటపాడు),సెప్టెంబర్ 12,ప్రభాతవార్త :** జగనన్న ఆరోగ్య సురక్ష అక్టోబర్ 3 వ తేది నుండి జరుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బ్రిజిత అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష పై అవగాహన కార్యాక్రమాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో బ్రిజిత మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ జగనన్న ఆరోగ్య సురక్షను ప్రారంభిస్తుందన్నారు.గ్రామ వాలంటీర్లు ,వైద్య సిబ్బంది సమన్వ యంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.డోర్ టు డోర్ ప్రచారం చేసి ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించడం ,చికిత్స మరియు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు వంటి జెఎఎస్ ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమములో ఎంపిడిఓ సాయిప్రసాద్,తహశీల్ధార్ సోమ్లా నాయక్ వైద్యాధికారులు డాక్టర్ ఆయూబ్ అప్సర్,డాక్టర్ వనజ సిహెచ్‌వో ఓంకారయ్య ఇతర వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో కక్ష సాధింపు చర్యలు మంచి పద్దతి కాదు



**నెల్లూ్లరు,సెప్టెంబరు12 ప్రభాతవార్త-విద ్య** రాజకీయాల్లో కక్ష సాధింపు చర్యలు మంచి పద్దతి కాదని ప్రస్తు తం అధికారంలో ఉన్నామనే భ్రమలో ఏం చేసినా చెల్లుతుందని అనుకోవటం ఉట్టి భ్రమేనని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల్లో తమ పార్టీకి వస్తున్న మద్ద తును చూసి వైకాపా నాయకుల్లో భయాందోళణలను మెదలైయ్యాయన్నారు. నిత్యం తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నామాన్ని స్మరిస్తూ ప్రెస్‌మీట్‌లు పెట్టుకుని కాలం గడుపుతున్నారని దుయ్యబట్టారు. చట్టం అందరికి సమానంగా ఉండాలని, అలా కాకుండా పేదలకు ఓ చట్టం, పెద్దలకు ఓ చట్టంలా పనిచేస్తే పోలీ సులు, న్యాయవ్యవస్థలపై ప్రజలు విశ్వాసాన్ని కోల్పోవాల్సి వస్తుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్య మం త్రిగా, విభజనానంతర రాష్ట్రానికి ప్రప్రథమ ముఖ్యమంత్రిగా , ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్ష నేతగా అనేక హో దాలు అనుభవించిన 70పదుల వయస్సు దాటిన చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయటం దారుణ మ న్నారు. అలాగే ఆయన అరెస్టును పైశాచిక ఆనందంతో వైకాపా నేతలను భాణాసంచా పేల్చి సంబరాలు చేసుకుంటుంటే పోలీసులు వారిని కనీసం మందలించక పోవటం విచారకరమన్నారు. పార్టీలకు ఆతీతంగా చంద్రబాబును అరెస్టుచేయడాన్ని ఖండించిన తమ అధినేత పవన్‌కళ్యాణ్‌ను ప్రజలు మెచ్చుకుంటున్నా రన్నా రు. రాష్ట్రంలో ప్రతిపక్షాలను అననిచేసే దోరణిలో రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ విధించి ప్రజా స్వామ్యాన్ని కూనీ చేశారన్నారు. ప్రజలు, ప్రతిపక్షనాయకులకుభావ ప్రకటన, నిరసనలు చేసుకునే హక్కు రాజ్యాంగం కల్పిందించని పోలీసులు వాటిని భంగం చేశారన్నారు. ఇది ఇలా ఉంటే రాష్ట్రంతో పాటూ జిల్లాలో కూడా వైకాపా నాయకులు, ఎమ్మెల్యేలు చేస్తున్న ఇసుక మాఫియా, అక్రమ రవానా వంటి చర్యలకు ఇంత వరకు శిక్షలు లేవని, వీటిపై తాము అనేకమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు, వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేకపోయిందని గుర్తుచేశారు. సర్వేపల్లి నియోజక వర్గంలో ప్రజలు కాలుష్య కోరల్లో అల్లాడిపోతున్నా సంభం దిత ఎమ్మెల్యే , ప్రస్తుత మంత్రి స్పందించటకపోవటం సిగ్గుచేటన్నారు. ప్రజలు వైకాపా నాయకులు వికృత చేష్టలను నిశితంగా పరిశీలిస్తునా న్నరని, రానున్న ఎన్నికల్లో వీరికి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్ర మంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బద్దెపూడి సుధీర్, కాపు సంక్షేమ సేన వర్కింగ్ ఇన్‌చార్జ్ సుధామాధవ్, వర్కింగ్ కమిటి సభ్యురాలు భవాని, వీర మహిళలు కృష్ణవేణి, హైమావతి, రేవతి, నాయుకలు శీను, ప్రశాంత్‌గౌడ్, మౌనిష్, హేమచంద్ర యాదవ్, వర్షన్, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు గజదొంగని ఎప్పుడైనా జైలుకుపోతాడని ఆనాడే ఎన్టీఆర్ చెప్పారు



**కావలి,సెప్టెంబరు 12 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దుర్మార్గుడు, గజదొంగ అని ఎప్పుడైనా ఏదో ఒకరూపంలో జైలుకుపోతాడని ఆనాడే టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు చెప్పారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి గుర్తు చేశారు. పిల్లను ఇచ్చిన మామను మోసం చేసి వెన్నుపోటుపొడిచిన నీచ, నికృష్ణుడని ఎన్టీఆర్ అన్నారని ఎమ్మెల్యే తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 17వ వార్డు బుడమగుంట కాలనీలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ నంబూరు వెంకటేశ్వర్లు, నాయకులు, వార్డు ప్రజలు భారీ గజమాల వేసి మేళతాళాలతో, బాణా సంచా పేల్చి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమారెడ్డికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాతమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు. లబ్దిదారులకు అందజేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు కరపత్రాలు అందజేసి ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలిపాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు.ఎస్సీ,ఎస్టీ కాలనీల్లో పర్యటిస్తున్నప్పుడు వారు చూపుతున్న అభిమానం మరువలేనిదన్నారు. ఇది పేదల ప్రభుత్వమని పేదలకు, పెత్తందార్లకు మధ్య జరుగుతున్న యుద్ధమని తెలిపారు. నారా చంద్రబాబునాయుడు గజదొంగ అని ఆ గజదొంగకు పచ్చమీడియా సహకరిస్తుందని విమర్శించారు. ఆయన జైలు నెంబరు 7691 అని ఆయన లక్కి నెంబరు 23 వచ్చే విధంగా ఇవ్వడం రాష్ట్ర ప్రజలందరూ హర్షిస్తున్నారన్నారు. ఇక నుండి టిడిపికి అమ్మ అబ్బ లేరని చంద్రబాబు దొంగలాగా జైలులో వున్నాడని తెలిసారు. ఆయన కొడుకు నారా లోకేష్ కూడా ఈ కేసులో ప్రముఖ పాత్ర పోషించి వున్నందున కొడుకు కూడా జైలుకు వెళుతాడని తెలిపారు. నారా లోకేష్ సంకలో పెట్టుకొని ఊరంతా వెతికినట్లు దొంగ అయిన చంద్రబాబుని పక్కనే పెట్టుకొని అందరిని విమర్శించడం విడ్డూరంగా వుందన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారికి అండగా వుంటూ రాష్ట్రంలోనే కాకుండా దేశంలో ఎక్కడా లేని విధంగా 55 వేల కోట్ల రూపాయలు ప్రజలకు ఖర్చు పెట్టిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వున్న 14 సంవత్సరాలలో చేసిన స్కాంలు అన్ని బయటకు వస్తాయని జీవితాంతం జైలులో వుంటాడని ఆయనకు తోడుగా కుమారుడు నారా లోకేష్ కూడా వుంటాడన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్, 17వ వార్డు వైసిపి నాయకులు పలకా వెంకటేశ్వరరెడ్డి, వేమిరెడ్డి జయరామిరెడ్డి, వేలమూరి జగదీశ్వరరెడ్డి, పలకా నందగోపాలరెడ్డి, శెట్టిపల్లి రమేష్, ఇర్ల సురేష్, పట్టణ వైసిపి నాయకులు, కార్యకర్తలు, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## చంబ్రాబు నాయుడును అరెస్ట్ చేయడం దుర్మార్గం

**చేజర్ల,సెప్టెంబర్12,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు నాయుడును అక్రమ కేసుల్లో ఇరికించి జైలుకు పంప డం జగన్‌పాలన పతనానికి నాంది అని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే, టిడ ి పి నాయకుడు కొమ్మి లక్ష్మయ్యనాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఆ యన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ చంద్రబాబు నాయుడు 40సంవత్సరాల రాజకీయ జీవితంలో మచ్చలేని నా యకుడిగా, మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా ప్రజల గుండెల్లో చిరస్థాయి గా నిలిచి ప్రజల హృదయాలను గెలుచుకున్న నేత అ న్నారు. మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేసి జైలుకు పంపడం దుర్మార్గమని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా అరెస్ట్ చేసినందుకు జగన్ తగిన మూల్యం చెల్లించుకొనక తప్పదని హెచ్చరించారు. వైసిపి ప్రభుత్వం కక్షసాధింపు చర్యల్లో భాగంగా చంద్రబాబును అరెస్ట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రశాంతంగా కార్యకర్తలను భయభ్రాంతుల్ని చేసి అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ప్రజా క్షేత్రంలో ప్రజలమధ్య తిరుగుతున్న నేపథ్యంలో స్పందన చూసి ఓర్వలేక కుట్రపన్ని తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారని ఆరోపించారు. అలాగే నారా లోకేష్‌బాబు చేస్తున్న యువగళం పాదయాత్రకు వస్తున్న జనసందోహం చూసి ఓర్వలేక ఇటువంటి అనైతిక చర్యలకు పాల్పడడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడును అక్రమంగా నిర్భంధించి జైల్లో పెట్టి తెలుగుదేశంపార్టీ నాయకులను భయపెట్టాలని అనుకోవడం నీతిమాలిన చర్యగా భావించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వైకాపా పాలనలో చేసే దుర్మార్గాలను ఆయన తీవ్రంగా ఖండించారు.

## శ్రీ మహలక్ష్మి ఆలయంలో లక్ష కుంకుమార్చన

**కావలి రూరల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త** కావలి ముసునూరులో వేంచేసి వున్న శ్రీ మహలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శోభకృత్ నామ సంవత్సర శ్రావణ మా సం ఆఖరి మంగళవారం కావలి బ్రాహ్మణ సంఘం నిర్వహణలో నెల్లూరు బ్రాహ్మణ సేవా సమి తి సహకారంతో ఆలయ ప్రధాన అర్చకులు తెలికేపల్లి భాస్కరశర్మ (బా లు) స్వామి ఆధ్వర్యంలో అమ్మవారి అనుగ్రహం, స్త్రీల సౌభాగ్యం కొరకు, సకల కార్యదిగ్వి జయం కొరకు లక్ష కుంకుమార్చన అత్యంత వైభవంగా జరిగింది. ఈ కుంకుమార్చనలో వంద మంది మహి ళలు పాల్గొన్నారు. ఈ పూజలో పాల్గొన్న మహిళలకు అమ్మవారి రూపు అందజేశారు. అమ్మవారి కుంకుమా ర్చనలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వారికి తీర్ధప్రసాదాలు అందజేసి భోజన ఏర్పాట్లు చేశారు. మహిళా సంఘం సెక్రటరీ వారి బృందం నెల్లూరు నుండి వచ్చి పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ మహాసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడ్లదొన వాసుదేవరావు, రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు ఇసుకపల్లి కామేశ్వరి ప్రసాద్, కావలి అధ్యక్షులు పి.వి.ఎస్.ప్రసాద్, మహిళా ప్రధాన కార్యదర్శి మీనాబాల, బ్రాహ్మణ సంఘం నేతలు పాల్గొన్నారు.

